క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


సీఐ శ్రీనివాసులు

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు సీఐగా శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ ఆశీర్వాదం వి.కోటకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అనంతపురం త్రీటౌన్ పీఎస్‌లో పనిచేస్తున్న శ్రీనివాసులు బదిలీపై కల్లూరుకు వచ్చారు. సీఐ మాట్లాడుతూ కల్లూరు సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడడం, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్రీడావస్తువుల వితరణ


విద్యార్థులతో దాతలు, ఉపాధ్యాయులు

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక పలమనేరు పరిరక్షణ సమితి (పీపీఎస్) నిర్వాహకులు క్రీడావస్తువులను బుధవారం పంపిణీ చేశారు. క్రీడలతో మానసిక వికాసంతో శారీరక వికాసం పెంపొందుతుందని ఈసందర్భంగా దాతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీపీఎస్ నేతలు సుబ్రమణ్యంపిళ్లై, నరసింహులు, ఏపీ ఎన్జీఓ నేత ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

ఐటీఐలో అడ్మిషన్లు

పుంగనూరు: గూడూరుపల్లె ఐటీఐ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్, సివిల్, డీజిల్, రెండేళ్ల కోర్సు పురుషులకు, ఫ్యాషన్ అండ్ డిజైన్ టెక్నాలజీలో మహిళల కోసం ఏడాది కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభించామన్నారు. ఆసక్తి గలవారు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ఈనెల 31 సాయంత్రంలోపు సమర్పించాలన్నారు.

చిన్నారుల కంటి భద్రతే లక్ష్యం


కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: బడి పిల్లల కంటిచూపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఏడాది వారికి ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాలు చేపడుతుందని ఎంపీపీ యువరాజు అన్నారు. బుధవారం చింతమాకులపల్లి పంచాయతీ పసలమంద గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ రామచంద్రప్ప, వైస్ సర్పంచ్ రమణప్ప, చైర్మన్ చిరూపా పాల్గొన్నారు.

ప్రింటర్ వితరణ


విద్యార్థులకు ప్రింటర్ అందజేత

గుడుపల్లె: గుడుపల్లెలోని మోడల్ స్కూల్‌కు కల్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రూ.15 వేలు విలువ చేసే ప్రింటర్‌ను వితరణ చేశారు. బుధవారం మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సమావేశం నిర్వహించి పాఠశాలకు కావాల్సిన సామగ్రిని అందజేశారు. ప్రిన్సిపల్ భువనేశ్వరి పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన

వి.కోట: నేడు గురువారం మండల వెలుగు కార్యాలయంలో యువతకు ఉద్యోగావకాశాలపై అవగాహ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ యువరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాల కోసం 9390504611, 9390504632 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సన్మానం


గురువులకు సన్మానం

పలమనేరు: మండలంలోని టి.వడ్డూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన రజాక్, అమరావతిలను సర్పంచ్ మునస్వామి, గ్రామస్తులు పాఠశాల వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. జగమర్ల బడిలో పనిచేస్తూ పదోన్నతిపై వెళ్లిన అస్లాంను సైతం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కేశవులు, వెంకటేశు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు తప్పనిసరి

సోమల: మేకలకు, గొర్రెలకు తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించాలని పశు వైద్యాధికారి చందనప్రియ సూచించారు. బుధవారం సోమలలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణకు మందులను వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తలతిక్క పవన్‌ను అరెస్ట్ చేయాలి


పలమనేరులో పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు


శాంతిపురంలో పవన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు

- వలంటీర్ల నిరసన

పలమనేరు: నాక్కొంచెం తిక్కుందని సినిమాల్లో చెప్పినట్టే పవన్‌కల్యాణ్‌కు నిజంగానే తలతిక్క ఉందని ఇందతా సినిమాల్లో సరిపోతుందిగానీ నిజజీవితంలో చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని పట్టణానికి చెందిన పలువురు మహిళా వలంటీర్లు ఘాటుగా హెచ్చరించారు. వలంటీర్లపై పవన్‌కల్యాణ్ చేసిన వాఖ్యలకు నిరసనగా పలమనేరులో వారు బుధవారం నిరసన ర్యాలీ, ధర్నా, మానవహారాలను నిర్వహించి పవన్ దిష్టిబొమ్మను స్థానిక హైవేలో తగలబెట్టారు. వారు మాట్లాడుతూ వలంటీర్లను కించపరిచేలా మాట్లాడిన పవన్ తమకు క్షమాపణ చెప్పాలన్నారు. ఆయనకు మానసిక పరిస్థితి సరిగ్గాలేదేమోనని ఆరోపించారు. తాము జీతం తీసుకుంటూ వెట్టిచాకిరి చేయడం లేదని కేవలం జగనన్న పిలుపుతో సేవ చేయాలనే ఇందులోకి వచ్చామన్నారు. మరోసారి వలంటీర్లను తక్కువ చేసి మాట్లాడితే పవన్ నాలుక కోసి కారం పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని వలంటీర్లు పాల్గొన్నారు.

పవన్ దిష్టిబొమ్మ దహనం

బైరెడ్డిపల్లి: వలంటీర్లకు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని మండలంలోని వలంటీర్లు బుధవారం నిరసన తెలిపారు. పవన్‌కల్యాణ్ డౌన్‌డౌన్ అంటూ బైరెడ్డిపల్లె పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బైరెడ్డిపల్లె చెక్‌పోస్టు కూడలి వద్ద పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అవినీతికి పాల్పడకుండా ప్రజలకు సేవ చేస్తున్న వలంటీర్లపై నిందలు వేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని వలంటీర్లు హెచ్చరించారు.

వి.కోటలో..

వి.కోట: మండలం కేంద్రంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద గ్రామ వలంటీర్లు, మండల ప్రజాప్రతినిధులు పవన్‌కల్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసనలు హోరెత్తించారు. వారు మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. అనంతరం పవన్ కల్యాణ్ దిష్టి బొమ్మకు నిప్పు పెట్టి దహనం చేశారు. ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, సచివాలయ మండల కన్వీనర్ కిషోర్‌రెడ్డి, సర్పంచులు, కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపలె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు పవన్ దిష్టి బొమ్మను ఊరేగింపుగా వలంటీర్లు, పార్టీ నేతలు తీసుకొచ్చి మెయిన్ రోడ్డులో మానవహారంగా నిలబడి పవన్ కల్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, మండల కన్వీనర్ రామక్రిష్ణ, వలంటీర్లు పాల్గొన్నారు.

పవన్ క్షమాపణలు చెప్పాలి

శాంతిపురం: ప్రజలు–ప్రభుత్వం మధ్య వారధులుగా ఉంటూ ప్రజాసేవ చేస్తున్న తమపై కుట్రపూరితంగా ఆరోపణలు చేసిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని గ్రామ వలంటీర్లు డిమాండ్ చేశారు. పవన్ వ్యాఖ్యలకు నిరసనగా మండల సచివాలయం నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ చేసి మానవహారంగా ఏర్పడ్డారు. తమపై అవాస్తవ ఆరోపణలు చేసిన పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పవన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి నిప్పుపెట్టారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, నేతలు విజయకుమార్, గజ్జల రమేష్ సంఘీభావం తెలిపారు.


బైరెడ్డిపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న వలంటీర్లు


గుడుపల్లెలో పవన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు


శాంతిపురంలో ర్యాలీగా వెళ్తున్న వలంటీర్లు

విద్యాప్రమాణాల పెంపుపై దృష్టి పెట్టాలి

- కలెక్టర్ షణ్మోహన్


పత్తికొండలో అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

గంగవరం: రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు ద్వారా ప్రభుత్వ బడులను ఎంతో అభివృద్ధి చేసిందని అయితే పిల్లల్లో విద్యాప్రమాణాలను పెంచేందుకు ఉపాధ్యాయులు దృష్టి పెట్టాల్సిన అవరసం ఎంతైనా ఉందని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. బుధవారం ఆయన స్థానిక కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడి డిజిటల్ బోధనపై టీచర్లను ఆరాతీశారు. పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన అమలును ప్రత్యక్షంగా చూశారు. అనంతరం పక్కనే ఉన్న జగనన్న లేఅవుట్‌ను పరిశీలించారు. అనంతరం పత్తికొండ పీహెచ్‌సీలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని పరిశీలించారు. తక్కువ బరువున్న పిల్లల విషయంలో కేర్ తీసుకోవాలని అక్కడి వర్కర్‌ను ఆదేశించారు.

18న జాబ్‌మేళా

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 18న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పది నుంచి పీజీ దాకా చదివిన యువతి, యువకులకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో ఐదు బహుళజాతి కంపెనీల ప్రతినిధులు పాల్గొననున్నట్లు అందులో తెలిపారు. అవకాశాన్ని నియోజకవర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అందులో ఆయన సూచించారు.

ప్రజల గుండె చప్పుడు జగన్


భూమి పూజలో ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

- సీసీ రోడ్ల భూమి పూజలో ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

గంగవరం: పేద ప్రజల గుండె చప్పుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప అన్నారు. మండలంలోని తాళ్లపల్లి, మామడుగు, సాయినగర్‌లోని ద్వారకామాయి వీధి, సాయిబాలాజి వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీ గ్రాంట్స్‌లో రూ. 40 లక్షల నిధులు మంజూరయ్యాయి. బుధవారం ద్వారకామాయి వీధిలో జరిగిన సీసీ రోడ్డు భూమిపూజ కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి ఎంపీ రెడ్డెప్ప హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా పథకాలు చేరవేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్టు తెలిపారు. అలాగే జెడ్పీ నిధులు తీసుకొచ్చి పడమటి మండలాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్న జెడ్పీ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ వెంకటరమణ, సర్పంచ్ చంద్రమ్మ, పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, నేతలు చంద్రప్ప, బాలక్రిష్ణ, సిద్ధప్ప, ఆనంద, బాబు, బాలాజి, మంజునాథ్, బాలు పాల్గొన్నారు.

వేలంలో రూ.7.87 లక్షల ఆదాయం

గుడుపల్లె: గుడివంక సుబ్రమణ్యస్వామి ఆలయ అంగళ్ల వేలం పాటలో రూ.7లక్షల 87 వేల ఆదాయం లభించిందని ఆలయ చైర్మన్ సుబ్రమణ్యం, ఈఓ చలపతి తెలిపారు. బుధవారం గుడివంక ఆలయం వద్ద వేలం పాటను నిర్వహించారు. వేలం పాటలో దేవదాయశాఖ అధికారులు కిరణ్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కమలాకరణ్ పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు


సీసీ రోడ్లకు మార్కింగ్ చేస్తున్న నేతలు

వి.కోట: మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక పూలమార్కెట్‌ను సందర్శించి నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనుల కోసం మార్కింగ్ చేపట్టారు. వైస్ చైర్మన్ అంజప్ప, డీఈ హరినాథ్‌రెడ్డి, మార్కెట్ సెక్రటరీ సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన


సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

- పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచేలా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులతో కలిసి బుధవారం మండలంలోని సంపల్లె, పెద్దవెలగటూరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందజేశారు. పలుచోట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెలేకి హారతులు పట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే పాలనను తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలలో వైఎస్సార్‌సీపీ విజయ పతాకం ఎగురవేసేలా ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సుష్మకీర్తి, పెద్దపంజాణి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, అంజమ్మ, సింగల్ విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ పృథ్వీ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హరినాథ్, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు తమ్మిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు ఎర్రబల్లి శ్రీనివాసులు, సురేష్, సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, నేత రాజారెడ్డి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు..

చిన్నవెలగటూరు, ఓబులాపురం, షికారిపాళ్యం గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి తెలిపారు.

పేదల అభ్యున్నతే జగనన్న లక్ష్యం


బుక్‌లెట్లను అందిస్తున్న ఎమ్మెల్సీ భరత్

- ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: రాష్ట్రంలోని పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం బోయనపల్లి, సిద్ధావూరు గ్రామాల్లో ఇంటింట పర్యటించారు. సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ గాంధీ కలలను సాకారం చేస్తూ గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థలతో గ్రామ స్వరాజ్యం సాధించిన ఘనత సీఎందేనన్నారు. జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, సర్పంచ్ ఏపీ జయరాం, ఎంపీటీసీ రాజప్ప, నేతలు జగదీష్, రామూర్తి, అప్పిరెడ్డి, మునస్వామి, పళని, పుంగావనం, వెంకటస్వామి, మంజునాథ్, నాథమణి పాల్గొన్నారు.

బోయకొండలో రూ.1.50కోట్లతో సిమెంట్ రోడ్డు


భూమిపూజలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మ ఆలయం గంగాపురంలోని ముఖద్వారం వద్ద రూ.1.50 కోట్ల నిధులతో సిమెంటు రోడ్డు పనులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. బోయకొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయమన్నారు. గంగాపురం, పాతబోయకొండ ఆలయ కార్యాలయం, వసతి గృహాల వరకు సిమెంట్ రోడ్లు వేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో పీఆర్ డీఈఈ ప్రసాద్, బోయకొండ ఈఓ చంద్రమౌళి, పాల ఏకరి కార్పొరేషన్ డైరక్టర్ లడ్డూరమణ, నేతలు మహమ్మద్ షఫి, వినోద్‌రెడ్డి, డిష్ సూరి, భాస్కర్, రెడ్డెప్ప పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు అపూర్వ స్పందన


పుంగనూరు రహ్మత్ నగర్‌లో జగనన్న సురక్ష


సదుంలో..

పుంగనూరు: బసివినాయునిపల్లె, కపాడంమిట్టపల్లెలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ నారాయణ, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి, మండల సచివాలయల కన్వీనర్ కొత్తపల్లి చెంగారెడ్డి, నేతలు దేశిదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, మునస్వామి, నారాయణరెడ్డి పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రహ్మత్ నగర్‌లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీమ జిల్లాల మైనార్టీ సెల్ కన్వీనర్ ఫక్రుద్దిన్‌షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌన్సిలర్ సాజిదా బేగం పాల్గొన్నారు.

చౌడేపల్లె: గడ్డంవారిపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 52మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీడీఓ సుధాకర్, పీఆర్ డీఈ ప్రసాద్, ఎంపీపీ రామమూర్తి, సర్పంచ్ భాగ్యవతి, ఎంపీటీసీ శ్రీరాములు, మండల సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ, నేతలు రెడ్డెప్పరెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, గిరిబాబు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: కమ్మపాళ్యం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ లోకేశ్వరరావు, ఎంపీడీఓ భాస్కర్, సర్పంచ్ అరుణ పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ ఆంజమ్మ, జిల్లా కార్యదర్శి మాకయ్య, పీఎస్ జఫ్రుల్లా, నేతలు మునిరాజ, హేమచంద్ర పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: చెరుకువారిపల్లె సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్‌లు అనితాకుమారి, ఐశ్వర్య, ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దార్ చంద్రశేఖర్, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.


పలమనేరులో ధ్రువీకరణపత్రాలను ఇస్తున్న కమిషనర్ కిరణ్‌కుమార్

పలమనేరులో..

పలమనేరు: మున్సిపాలిటీలోని పాతపేట సచివాలయ పరిధిలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 101 సమస్యలను పరిష్కరించినట్టు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ తెలిపారు. అవరమైన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కౌన్సిలర్లు కోదండరామయ్య, రహీంఖాన్ పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: రొంపిచెర్ల–1 గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. 1,153 సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. 1,153 రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని తహసీల్దార్ అమరనాథ్ ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీటీసీలు సీరాజున్నీసా, రహీమాబీ, వైఎస్సార్‌సీపీ నేతలు చెంచురెడ్డి, కరీముల్లా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య పాల్గొన్నారు.


బసివినాయునిపల్లెలో..


గడ్డంవారిపల్లెలో..


పెద్దపంజాణిలో..


రొంపిచెర్లలో..